సూక్తులు

# 369 మంచిమాణిక్యాలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని ఆర్కైవ్ వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ఆర్కైవ్ వారి వెబ్ సైట్: https://archive.org
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో ఆర్కైవ్ వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## ఆర్కైవ్ వారి వెబ్ సైట్:

## https://archive.org/



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!



ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# 369 మంచి మాణిక్యాలు

1. ఏ ఊళ్లో గ్రంథాలయాన్ని ప్రారంభించాలని కార్యకర్త బయలుదేరాడో అచట దేశం కోసం పరితపించే వ్యక్తి ఉన్నాడని అర్థం.
2. ఇతరులకంటె మెరుగ్గా ఉండాలనుకోవడం కన్నా ఎప్పడూ నీకంటె నువ్వు మరింకింత మెరుగ్గా ఉండటానికి ప్రయత్నించు.
3. నీ మాటలు, చేతలు శాంతి మార్గం వైపు మళ్లించు, నీ ఆలోచనలు స్వచ్ఛంగా ఉంటే ప్రతి పనీ ఉన్నతమవుతుంది.
4. నీమనసులో నీకు ప్రశాంతత దొరకకపోతే మరెక్కడో వుంటుందనుకోవడం భ్రమ.
5. మంచిమాట చెప్పడం కన్నా, మంచిపని చేయడం ఉత్తమం.
6. ఓడి పోతున్నామని తెలిసిన క్షణంలోనూ ఉత్సాహాన్ని కోల్పోనివారే నిజమైన ధైర్యవంతులు.
7. కష్టాల చిట్టా విప్పకు, అందరికీ అవి మామూలే. నీకున్న సుఖాలను గమనించు అవే నీకు వరాలు.
8. క్షమించడంవల్ల గతం మారిపోక పోవచ్చు. కానీ, భవిష్యత్తు మాత్రం తప్పక మారుతుంది నీకు అనుకూలంగా.
9. జీవితాన్ని ఆశావహ దృక్పథంతో గడపటం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆయుర్దాయాన్ని కూడా పెంచుతుంది.
10. నీగమ్యాన్ని నిర్ణయించేది నీచేతలు, నీ నిర్ణయాలేతప్ప నీ అరచేతి గీతలు కావు.
11. ఒక్కోసారి మనం చేయవలసిన పనులకన్నా, చేయకూడని పనులులేవో తెలుసుకోవడం చాలా అవసరం.
12. జీవితంలో ఎదురయ్యే కష్టాలను చూసి నీరు కారకూడదు. అవి నిన్ను నువ్వు నిరూపించుకోవటానికి ఉపకరిస్తాయి.
13. విజయం దానంతట అదిరాదు. సాధనతోనే అది సాధ్యమవుతుంది.
14. ఇతరులను సంతోషంగా ఉంచాలన్నా, నువ్వు సంతోషంగా ఉండాలన్నా నీలో కరుణ ఉండాలి.
15. ముళ్ల మధ్య ఉన్నా గులాబీ అందంగా విరబూస్తున్నట్లే కష్టాలు చుట్టుముట్టినా ధీరుల పెదాలపై చిరునవ్వు చెదరదు.
16. మంచి శ్రోత ప్రతిచోట గుర్తింపు పొందుతాడు. శ్రద్ధగా వినే అలవాటువల్ల కాలక్రమంలో జ్ఞానాన్ని పొందుతాడు.
17. మంచి మనీషి ఆలోచన ఎప్పడూ వృథా కాదు. మరింకిందెరికో స్ఫూర్తినిస్తుంది.
18. అసాధ్యాలను సుసాధ్యం చేయాలంటే, సాధ్యం కానిదేదీ ఉండదని నమ్మటమే మార్గం.
19. మీకింకా మిగిలిన జీవితాన్ని, మీ జీవితంలోని ఒక అద్భుతమైన భాగంగా మలచుకోవచ్చు- అది ఈ క్షణం నుంచే.
20. నిజమైన ప్రేమ ఇస్తుందే కానీ ఇమ్మని కోరదు. బాధలను సహిస్తుందే కానీ బాధలు పెట్టదు.
21. గెలిచిన వాడికి గతం ఉంటుంది, ఓడినవాడికి భవిష్యత్తు ఉంటుంది!

22. నీలోని ప్రతిభను, తెలివి తేటలను, నైపుణ్యాలను, శక్తిసామర్థాలను మరింత గొప్పగా, మరింత మెరుగ్గా, మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడానికి నీకు లభించే సువర్ణ అవకాశమే “ఓటమి”.
23. ఆరాటం ముందు పోరాటం ఎంత? సంకల్పం ముందు వైకల్యం ఎంత? దృఢ చిత్తం ముందు దురదృష్టం ఎంత? ఎదురీత ముందు విధిరాత ఎంత?
24. గెలుపుకోసం అడ్డదారులు వద్దు. మీ శక్తిని పూర్తిగా వినియోగిస్తే గెలుపు తథ్యం.
25. మీకు సంతోషాన్ని కలిగించేది మీరు ఉన్న స్థానం కాదు, మీ స్వభావం.
26. నువ్వు నిరుపేదవని అనుకోవద్దు. శక్తి నిచ్చేది ధనం కాదు. శక్తి నిచ్చేది మీ మంచితనం, మీ పవిత్రత, మీ దృఢచిత్తం, మీ కార్యాచరణ.
27. ప్రతిపనిని సులభంగా ఎలా చేయాలో తెలుసుకోవాలి. కానీ ఏ పనినీ చులకన చేసి చూడొద్దు.
28. ఎదురుచూస్తూ కూర్చునే వారికన్నా, ముందడుగు వేసేవారికే సర్వం సిద్ధిస్తుంది.
29. తెలివైనవాడు ఒక శాతం స్ఫూర్తితో తొంభైతొమ్మిది శాతం కష్టపడి స్ఫూర్తిని సాకారం చేసుకుంటాడు.
30. విద్యతో వినయం, వినయంతో వ్యక్తిత్వం, వ్యక్తిత్వంతో ధనం, ధనంతో ధర్మం, ధర్మంతో సుఖం వరుసగా లభిస్తాయి.
31. నీ శక్తి సామర్థ్యాలను పెంపు చేసుకోవడానికి నీ సమయాన్ని వినియోగించు. అప్పుడు ఇతరులను విమర్శించే తీరిక నీకు ఉండదు.
32. సత్యాన్ని మించిన ధర్మంలేదు. పరోపకారాన్ని మించిన దైవప్రార్థన లేదు.
33. వినయంతో ప్రారంభించి, సహనంతో కొనసాగిస్తేనే మహాకార్యాలు సాధ్యమవుతాయి.
34. బుద్ధిమంతులు అటు పుస్తకాన్ని, ఇటు జీవితాన్ని కలిపి చదువుతారు.
35. అభిరుచిని బట్టే ప్రవర్తన ఉంటుంది. ఆ ప్రవర్తనే మన విధిని నిర్దేశిస్తుంది.
36. అవసరాలను, పరిస్థితులను గమనిస్తూ జీవించేవారు క్లిష్టసమయాల్లో వారిని వారు కాపాడుకోగలుగుతారు.
37. ప్రతిఫలాన్ని ఆశించకుండా మంచిపనికి చేతనైనంత సహాయపడేవారు గొప్పవారు.
38. నిన్నటి చేదు రోజే నీ విజయ పరంపరలో స్ఫూర్తి అవ్వాలి. నేటి నిరంతర కృషే రేపటి బంగారు భవిష్యత్తుకు నిచ్చెన అవుతుంది.
39. నీవు తప్పదారిలో నడవకుండా, హెచ్చరించేవాడే నిజమైన స్నేహితుడు.
40. క్రమశిక్షణగల వారినే విజయం ప్రేమిస్తుంది. వరిస్తుంది.
41. ఏది ఉంచుకోవాలో, మరి ఏది పెంచుకోవాలో, ఏది వదిలించుకోవాలో తెలుసుకోగలగడమే విజ్ఞత.
42. చెడును ఎత్తి చూపడం కాదు. దాని స్థానంలో మంచిని ప్రతిష్టించడమే నిజమైన సంస్కరణ.
43. నువ్వు ఎవరినైనా ప్రేమించావనుకో.. వాళ్ళ మానాన వారిని వదిలేయ్. అప్పుడు వాళ్ళే వెతుక్కుంటూ నీ దగ్గరకొస్తారు. ఒకవేళ రాలేదనుకో - అప్పుడు వారు నీ వారు కారనుకో.

44. ఒకసారి కూడా కార్యాచరణకు పూనుకోకుండా లక్షసార్లు కేవలం ఆలోచించి ఊరుకుండిపోతే ప్రయోజనం ఉండదు.
45. ఏకాగ్రత, ప్రతి నిమిషం కొత్తగా ఆలోచించటం, జ్ఞానంతో ఉండటం ఇలాంటివన్నీ సృజనాత్మకతలో భాగంగా ఉంటాయి.
46. సంతోషమంటే ఆరోగ్యంగా ఉండటం, చేదు జ్ఞాపకాలను మరచిపోవటమే.
47. మనకు తెలిసిన మంచి విషయాలను ఆసక్తి గలవారికి తెలియచెప్పటమే మీ జ్ఞానానికి పరమార్థం.
48. చేయబోయే పని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.
49. అపజయం అనేది ఓడిపోయిన విషయాన్ని మరోసారి మరింత తెలివిగా ఆరంభించడానికి ఓ అరుదైన అవకాశంగా భావించాలి.
50. ఒకరికి ఉపకారం చేస్తూ, అందువల్ల తమకే లాభించినట్టు వ్యవహరించడం మంచివారి లక్షణం.
51. అభినందించటమే తప్ప, అసూయపడకుండా ఉండటం మంచి లక్షణం.
52. ఒక చిన్నదీపం ప్రపంచానికి ఇవ్వగలిగినంత వెలుగుకన్నా ఒక మంచిపని ఈ ప్రపంచానికి ఎక్కువ మేలు చేస్తుంది.
53. మార్పునకు సిద్ధంగా ఉండండి. అపుడే కొత్త ప్రపంచాన్ని చూడగలుగుతారు.
54. ఇరవై ఏళ్ళప్పుడు సాహసం, ముప్పైలలో శక్తి - నలభైలలో సంపద, యాభైలలో వివేకం లేనివారికి ఎప్పటికీ ఉండవు.
55. క్షణం తీరిక లేకుండా, మంచి పనులలో నిమగ్నమై ఉండేవాడు, నిత్యం సంతోషంగా ఉంటాడు.
56. ఈ ప్రపంచంలో భయపడే మనస్తత్వం గలవారికి ఎప్పుడూ ప్రమాదాలు పైబడటానికి సిద్ధంగా ఉంటాయి.
57. పెద్ద కార్యాలను అసంపూర్ణంగా వదిలివేయడం కంటే, చిన్న పనులైనా సంపూర్ణంగా చేయగలగడం ఉత్తమం.
58. బంగారాన్ని ఏం చేసినా దాని విలువ మారదు... అలాగే ఎన్ని కష్టాలు ఎదురైనా ఉత్తముడి గుణం మారదు.
59. అసాధ్యమైన దానినే లక్ష్యంగా చేసుకోవాలి. అలాంటి లక్ష్యాన్ని సాధించగలిగినదే జీవితం.
60. కేవలం ప్రయత్నం ద్వారానే విజయం రాదు. కానీ, దానివల్ల మనిషి అనుభవం, విలువ పెరుగుతుంది.
61. ఆశావాదంతో గడపటమే అభివృద్ధికి మూలాధారం.
62. ఇతరుల కష్టాలను తమ కష్టాలుగా భావించే మనస్తత్వమే మంచితనాన్ని పెంచుతుంది.
63. ఈ రోజంతా మంచే జరుగుతుందని మిమ్మల్ని మీరు దీవించుకోండి.
64. మనిషి మనసులో వినయం ఎంత ఎదిగితే, ఆ మనిషి జీవితంలో అంతగా ఎదగగలుగుతాడు.
65. ఉత్తేజం కలిగించేవే ఉత్తమమైన పుస్తకాలు.

66. ప్రపంచంలో, మనం చేయలేమని అందరూ అనుకునే పనిని, మనం చేసి చూపించడంలోనే, అన్నిటినీ మించిన ఆనందం లభిస్తుంది.

67. పరులు మీకు చేసిన అపకారాన్ని పూర్తిగా మరచిపోండి. ఇంతకన్నా ముఖ్యం మీరు పరులకు అందించిన ఉపకారాన్ని మర్చిపోవడం.

68. అందరిలో మంచి చూడటం నేర్చుకుంటే మనలో మంచి మరింత పెరుగుతుంది.

69. మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది. మనం ఎలా వున్నామో సమాజం చెబుతుంది.

70. మంచిపని చేసేవాడు ఎప్పుడూ నష్టపోడు. అతనికి ఎల్లప్పుడూ మంచే జరుగుతుంది.

71. ఇతరులను అదుపు చేయడం గొప్ప విషయమే. కానీ తనను తాను అదుపు చేసుకోవడం అంతకన్నా కష్టమైన గొప్ప విషయం.

72. ఏ మనిషైనా చేయదగ్గ ఏమాత్రం ఖర్చులేని పని ఏమిటంటే ఎదుటి వ్యక్తిని చిరునవ్వుతో ఆప్యాయంగా పలుకరించడం.

73. మనం అనుకున్నట్లుగా జీవితం ఉండాలంటే మన ఆలోచనలూ, కార్యాచరణలు అలాగే ఉండాలి.

74. బక్కెట్ల కొద్దీ సలహాలివ్వడం కంటే, చెంచాడు ఆచరించడం మేలు.

75. జరిగిన దానికోసం బాధ, జరగనున్న దానికోసం భయం లేకుండా, జరుగుతున్న పనిపై ధ్యాస ఉన్నవాడే ఉత్తముడు.

76. చరిత్రను రాసింది విజేతలే.

77. రాత్రిపూట సూర్యుడు కనిపించలేదని కన్నీరు కారుస్తుంటే ఆఖరికి నక్షత్రాలు కూడా కనిపించకుండా పోతాయి.

78. తన కోపాన్ని అదుపులో పెట్టుకోలేనివాడు తన మనసును, శరీరాన్నీ కూడా అదుపు చేయలేడు.

79. మనుషులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ అనుభవాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

80. చాలామంది డబ్బు ఎలా పనిచేస్తుందో తెలుసుకోవడానికి ప్రయత్నించరు. అందుకే వారు జీవితాంతం దాని కోసమే పని చేస్తుంటారు.

81. చెడుగుణాలను వదిలివేయడానికి మంచిగుణాలను అభ్యసించు.

82. నిజాయితీగా పనిచేసే వారికి కాలం అనుకూలపడి తీరుతుంది.

83. ఓర్పు, శ్రమ, సహనం, ఆత్మ విశ్వాసం, ధైర్యం, మనోబలం ఇవే విజయసాధనకి ఆయుధాలు.

84. మనం బతకడం కాదు. జీవించడం నేర్చుకోవాలి. మనవల్ల మరో పదిమందికి మేలు జరగాలి.

84. ఎక్కువ మంది విమర్శిస్తారు. కొద్దిమంది ప్రశంసిస్తారు. బహు కొద్దిమంది ప్రోత్సహిస్తారు.

85. విజ్ఞానాభిలాషులు ఎల్లప్పుడూ యువకులుగానే ఉంటారు. అది కోల్పోయిన వారు వృద్ధులతో సమానం.

86. దానం ఇచ్చేవాడు “పొగడ్త” ఆశించకూడదు.

87. నిన్నటి పొరపాట్లతోను, రేపటి గురించి భయంతోనో ఈ రోజును వృథా చేయకు.

88. అయ్యింది, అవుతున్నది, అవ్వబోయేది కూడా నీ మంచికే.

89. నిరాడంబరంగా జీవించడం, ఉన్నతంగా ఆలోచించడం ప్రతి ఒక్కరూ చేయవలసిన పనులు.

90. అభివృద్ధి అనేది భవిష్యత్తుకు కొత్త అవకాశాలు కల్పించడమే కాదు, కొత్త నిబంధనలు కూడా పెడుతుంది.

91. నింద నిజమైతే తప్పక దిద్దుకో, అబద్ధమైతే నవ్వేసి ఊరుకో.

92. వారసత్వంగా సంక్రమించిన దానికంటే, స్వయంకృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.

93. తల్లిదండ్రులు పిల్లలకు మంచి సలహాలు, మంచి మార్గాన్ని మాత్రమే సూచించగలరు. కానీ వ్యక్తిత్వాన్ని మలచుకోవడం మాత్రం వారి చేతుల్లోనే ఉంటుంది.

94. గెలవాలన్న తపన తగ్గు ముఖంపడితే ఓటమికి దగ్గరైనట్లే.

95. దేని ద్వారా వ్యక్తిత్వం ఏర్పడుతుందో, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందో, బుద్ధి వికసిస్తుందో అదే మంచి విద్య.

96. సుఖశాంతులనేవి ఒకరికి నీవుఇచ్చే వాటిపై ఆధారపడి ఉంటాయి. అంతేకాని వారి నుండి నీవు పుచ్చుకునే వాటిపై కాదు.

97. అందం తొందరగా కంటికి పాతబడి పోతుంది. సౌశీల్యానికి మాత్రమే ఎప్పడూ నశించని ఆకర్షణ ఉంటుంది.

98. ప్రతి వ్యక్తీ గొప్పవాడయ్యేందుకు ప్రయత్నించవచ్చు. కానీ అది ఇతరుల పతనాన్ని కోరుకోవడంవల్ల కాకూడదు.

99. బాధ్యతారహితమైన మాటలు .... ఇతరులకు మనపై ఉన్న ప్రేమను తగ్గిస్తాయి.

100. సోమరితనం అన్నిటికీ కష్టాలు కలిగిస్తే, శ్రమ అన్నటినీ తేలిక చేస్తుంది.

101. భగవంతుణ్ణి మీరు ఎంత కోరినా మీకు ఇవ్వలేదంటే అది మీకు దక్కక పోవటమే మంచిదని అర్థం.

102. ఒక వ్యక్తి జీవితంలోని విజయము, అతడి సంకల్ప శక్తి, ఒకే నిష్పత్తిలో ఉంటాయి.

103. నిత్యమూ శ్రమించేవాడికి కొద్దిపాటి విశ్రాంతి అయినా సరిపోతుంది.

104. సర్దుబాటు మనస్తత్వం ఉన్నవాడే బతకడంలో బహునేర్పరి.

105. మనకు తెలిసిందేదో, తెలియనిదేదో తెలుసుకోవడమే నిజమైన విజ్ఞానం.

106. సంతోషంగా ఉండే వారితో స్నేహం చేయాలి.

107. ఇతరుల్ని అర్థం చేసుకున్నవాడు విజ్ఞాని. తనని తాను తెలుసుకున్నవాడే వివేకి.

108. స్వేచ్ఛగా జీవించే వ్యక్తి తన చుట్టూ గొప్ప వ్యక్తులను సృష్టించుకుంటాడు.

109. పరిస్థితులను శాంతియుతంగా ఎదుర్కోవడంవల్ల మనోబలం పెరుగుతుంది.

110. స్వలాభం కోసం చేసే పనులైనా, ఇతరులకు ఉపయోగపడే విధంగా ఉండాలి.

111. ప్రకృతి, కాలం, ధైర్యం .... ఈ మూడు ఉత్తమమైన గొప్ప వైద్యులు.

112. మనిషి జీవితానికి నిజాయితీ పునాది. మానవత్వంలో ఒక భాగం నిజాయితీ.

113. నిజాయితీగా కష్టపడి సంపాదించిన ధనం సంతోషం కలిగిస్తుంది.

114. దూరంగా ఉన్న 'గెలుపు' ను చూస్తూ ప్రయాణం చేస్తాడు సామాన్యుడు. 'గెలుపు'తోనే ప్రయాణం చేస్తాడు మేథావి !

115. క్షమించగలిగే మనస్తత్వం ఉన్నప్పుడు ప్రతిదానినీ అర్థం చేసుకోవడం తేలికవుతుంది.
116. పుస్తకాలు పుప్పొడి రేణువులవంటివి. కొత్త భావాలకు అవి బీజ కణాలు అవుతాయి.
117. నీ జీవితాన్ని ఎంత జాగ్రత్తగా నిర్మించుకుందామనుకున్నా, అనుకోని సంఘటనలు దానిని తారుమారు చేయవచ్చు.
118. శాంతి అనేది మానసికం, ఆధ్యాత్మికం. ఇది మీ జీవితాన్ని మాత్రమే కాకుండా ప్రపంచం మొత్తాన్ని మార్చగలుగుతుంది.
119. ప్రపంచమంతా నిద్రపోయిన తరువాత కూడా గెలిచేవాళ్ళు గమ్యంవైపు నడుస్తూనే ఉంటారు. చీకట్లో దారి తెలియక అప్పుడప్పుడు పడిపోవచ్చేమో కూడా, అయితే వారికి తెలుసు. మొగ్గలు చీకట్లోనే పువ్వులుగా వికసించటం ప్రారంభిస్తాయని.
120. జీవితంలో ప్రతీ పనికి ఒక మంచి ముగింపు ఉంటుంది. అది మంచిది కాకపోతే అది ముగింపు అనుకోవద్దు, అప్పుడే మొదలైందని అర్థం.
121. భయపడనివారు కోపిష్టులు కాదు, ప్రశాంతత తెలిసినవారు.
122. మనలోని శక్తియుక్తుల్ని మనం సమర్థంగా వెలికి తీసుకోగలిగితే, ఎంతటి జటిలమైన అవరోధమైనా మన అభివృద్ధిని ఆపలేదు.
123. ఏదో ఒకటి కోరుకోవడం తప్పకాదు. ఏ కోరికలు లేకుండా వుండడమే తప్ప.
124. ఒక పని, ఒక నిద్ర, కొంచెం ప్రేమ. అంతే - అదే జీవితం.
125. జీవితంలో అనుకున్నది సాధించగలిగినా, ఆనందం నీ వెంట లేకుంటే అంతా వ్యర్థమైనట్లే.
126. ప్రతి ఒక్కరిలో మంచిని చూడగలగటం, ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరించటమే నిజమైన ఆధ్యాత్మికత అంటే.
127. మనం ఎలాంటి మార్పునైతే ఆశిస్తున్నామో, అలాంటి మార్పు ముందు మనలోనే రావాలి.
128. మంచి హృదయం, మంచి ఆలోచన ఈ రెండూ అద్భుతమైన జోడి.
129. మంచివాళ్ళతో స్నేహం చెయ్యి. నిన్నూ వాళ్ళలాంటివారి గానే పరిగణిస్తారు.
130. ఎదుటివారి ఉన్నతిలోనే ఆనందం చూడగలిగే సంస్కారవంతులు దేశం అంతటా స్వాతి ముత్యాలై వెలుగుతూ వుంటారు.
131. ప్రపంచంలో చాలామంది తమకేమి కావాలో అడగలేరు. ఫలితంగా దేనినీ సాధించలేరు.
132. జీవితంలోని ఒడిదుడుకులకు కారణాలు మనసుకు తెలుస్తూనే ఉంటాయి. ధైర్యంగా ఒక నిర్ణయం తీసుకో గలిగితే మన జీవితం చక్కబడుతుంది.
133. పనిని ప్రేమించే గుణమే ఒక అత్యద్భుతమైన శక్తిని ప్రసాదిస్తుంది.
134. బాధ అనే అనుభవం నుండి మీరు బలమైన వ్యక్తిగా రూపుదిద్దుకుంటారు.
135. గొప్ప కార్యాలను సాధించాలంటే బలమైన అవరోధాలను అధిగమించాలి.
136. అతిగా ఆలోచించి వూరికుండిపోవటం కన్నా, మితంగానైనా ఆచరించడం, హితంగానైనా జీవించడంలోనే విజయాలు దాగి ఉన్నాయి.

137. నిజాయితీగల ధైర్యవంతులకు క్షమాగుణం ఉంటుంది.

138. నీవు కావాలనుకున్నది సాధించుకోవాలనుకుంటే నీలో ఉన్న శక్తిని నీవు విశ్వసించాలి.

139. ప్రపంచంలో పైకి వచ్చిన ప్రతివారూ, కలలుగని ఆ కలలని నిజం చేసుకోవడానికి శ్రమించినవారే.

140. ఇవ్వగలిగిన దానికంటె ఎక్కువ ఇవ్వడం ఔదార్యం. అవసరమైన దానికంటె తక్కువ తీసుకోవడం గౌరవం.

141. ఇతరులను మార్చాలని అందరూ అనుకుంటారు. కానీ వారిని వారు సంస్కరించుకోవటం మాత్రం చేయరు.

142. ప్రతిరోజు మనిషికి ఓ కొత్త అవకాశం. గతాన్ని దిద్దు కోవడానికి, వర్తమానాన్ని మెరుగుపరచుకోవడానికి.

143. జీవితంలో కావలసింది నిజమైన తపన. ఆందోళన కాదు.

144. మంచి నడవడిక అనేది ఎవరో ఇచ్చే కానుక కాదు, ఎవరికి వారు అనుసరించి సాధించవలసిన విజయం.

145. తన ఆశలకు తన శక్తిసామర్థ్యాలకు మధ్యనున్న అగాధాన్ని అర్థం చేసుకున్నవాడు సుఖపడతాడు.

146. చేదు గతాన్ని తవ్వుకునే కన్నా, తీపి భవిష్యత్తుకు ప్రణాళిక వెయ్యి.

147. మోసాలన్నిటిలోకి ఆత్మవంచనను మించిన మోసం మరొకటి లేదు.

148. యుక్త వయస్సులో బాధ్యతగా ఉండనివాడు, వృద్ధాప్యంలో ఇబ్బందులు పడతాడు.

149. మనలో ఆవగింజంత ఆత్మవిశ్వాసం వుంటే చాలు, విశ్వాన్నే జయించవచ్చు.

150. ప్రతివాళ్ళు తాము చేయవలసిన తమ పనిని బాధ్యతగా చేసుకుంటూపోతే ఈ ప్రపంచం ఇంతకన్నా చాలా వేగంగా ముందుకెళ్ళకలుగుతుంది.

151. కాలాన్ని అర్థం చేసుకోగలిగిన వ్యక్తి, జీవితాన్ని అపార్థం చేసుకోలేడు.

152. ఎప్పడూ నవ్వుతూనే ఉండగలిగితే అప్పడు ఈ ప్రపంచంలో నీకన్నా అందమైన వారు మరొకరు ఉండరు.

153. తనకు దక్కింది మాత్రమే-తనది దక్కలేదంటే - అది తనది కాదన్నమాట. దీన్ని బాగా అర్థం చేసుకుంటే మనిషికి ఆనందం లభిస్తుంది.

154. నువ్వు ఉత్సాహంగా తిరుగుతూ ఉంటే మొత్తం దేశమే నీ నేస్తమవుతుంది. ఎప్పడూ పడుకుని ఉంటే నీ చాపనే నిన్ను ఏవగించుకుంటుంది.

155. ఉన్నతమైన ఆలోచనలు చేయడమే గొప్పకాదు. వాటిని సాధించేవరకు కృషిని విడవని వారే గొప్పవారు.

156. కష్టంగా భావించే దాన్ని సాధించడం 'నేర్పు'. అసాధ్యంగా భావించే దాన్ని సాధించడం 'ప్రతిభ'.

157. తెలివితేటలు, సామర్థ్యం ఉన్నా సాధించాలన్న తపన లేకపోతే మిగిలేది వైఫల్యమే.

158. దానం చేస్తున్నాననే అహాన్ని విడిచి దానం చేయడం నేర్చుకో.

159. జ్ఞానంతో బుద్ధి శుభ్రపడుతుంది. దానంతో పవిత్రమవుతుంది. ప్రేమతో హృదయం నిర్మలమవుతుంది.

160. ఈ రోజును సద్వినియోగం చేసుకుంటే రేపటిని నవ్వుతూ ఆహ్వానించగలుగుతాం.

161. ఆశావహ దృక్పథం ఉన్నవారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారు. పరిపూర్ణ ఆరోగ్యం పొందిన వారికి అన్నీ సమకూరుతాయి.

162. ఏం చేయాలో చెప్పేది విజ్ఞానం. ఎలా చేయాలో తెలిపేది బుద్ధి కుశలత. అలా చేయగలగడం ప్రజ్ఞ.

163. గోరంత విత్తనం నుంచి పుట్టే మొక్క చక్కగా ఎదిగి గోపురమంత చెట్టవుతుంది.

164. మీరు అద్భుతమైన పనులను చేయబోతున్నారు. భయపడిన మరుక్షణం మీరు ఎందుకు పనికిరారు. ఈ ప్రపంచంలో బాధలన్నింటికీ భయమే కారణం.

165. ఇతరులను ద్వేషించటం అంటే నీ సమయాన్ని వృథా చేసుకోవడమే.

166. తప్పులు, పొరపాట్లతో ఓటమి రాదు. ఆ అనుభవాల నుంచి గుణపాఠం నేర్చుకోక పోవడంవల్ల వస్తుంది.

167. చక్కని అవకాశం చేజారిందని అదేపనిగా కుమిలి పోవద్దు. కన్నీళ్లతో మసకబారిన కళ్ళు మరోమంచి అవకాశాన్ని గుర్తించలేవు.

168. నేటి కాలంలో నలుగురితో పాటు అన్నట్లు కాక, వారికన్నా కాస్త మెరుగ్గా ఉండటానికి ప్రయత్నించాలి.

169. ఈ రోజు నువ్వు చేస్తున్న పని - రేపటి నీ గమ్యానికి నిన్ను దూరంగానో, దగ్గరగానో తీసుకెళ్తుంది.

170. వనరులూ వసతులూ కాదు, ఎవరి విజయానికైనా! ఆలోచనా విధానమే మూలం.

171. ఏదీ శాశ్వతం కాదు. ఎదుగుదల బాహ్యంగానే కాదు, అంతర్ముఖంగానూ ఉండాలి.

172. “ఆలోచన నుండి ఆచరణలు. ఆచరణలనుండి అలవాట్లు. అలవాట్లనుండి మేలైన వ్యక్తిత్వం. వ్యక్తిత్వమే భవిష్యత్తుకు బంగారుబాట వేస్తుంది.”

173. ఒక మంచి పుస్తకం మనలో దాగి ఉన్న శక్తులను మేల్కొల్పడానికి దోహదపడుతుంది.

174. కరుణ కలవాడు తన శక్తి సంపదలనే కాక అవసరాన్ని బట్టి తననే ఇచ్చుకుంటాడు.

175. అపారమైన ఆలోచనలు ఎన్ని ఉన్నా వ్యర్థమే - అవి అనుసరించి అమలు పరచనప్పడు.

176. మంచిమాటలు ఎంత ఎక్కువ చెప్పినా వాటిని గ్రహించేది అది కొద్దిమందే.

177. తల్లిదండ్రులకు సేవ చేయటం వల్ల ఋణమైతే తీరదు కాని, కనీసం కృతజ్ఞతైనా చూపించినట్లవుతుంది.

178. కోపం మానవ సహజం. కానీ, దాన్ని ఏ సమయంలో ఉపయోగించాలో తెలుసుకోవటమే విజ్ఞత.

179. సంతోషంగా ఉన్నావంటే నీ వెంటే ప్రపంచం ఉంటుంది. దుఃఖంలో ఉన్నావంటే నువ్వు ఒంటరిగానే మిగిలిపోతావు.

180. తెలియనిది అడిగితే బయటపడే అజ్ఞానం కొద్దిసేపే. అడగకపోతే జీవితాంతం అజ్ఞానంతోనే మిగిలిపోతారు.

181. నీ బాధకు కారణం ఏదైనా కావచ్చు, ఆ కారణంగా ఇతరులకు హాని చేయవద్దు.

182. ఎలాంటిదాని మీదైనా ద్వేషం లేనివారే ఆనందంగా జీవిస్తారు.

183. ఎవరైనా సరే తమ తెలివితేటలను మంచి పనులకు ఉపయోగిస్తే సమాజానికి మేలు జరుగుతుంది. చేసిన వాళ్లకు గౌరవం కలుగుతుంది.

184. గెలుపు గురించి అతిగా ఆలోచించొద్దు. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే చాలు.

185. బాధ్యతలు స్వీకరించిన వ్యక్తి మునుపటికంటే మరింత శక్తిగా, ఉన్నతంగా మారతాడు.

186. సాధారణంగా జీవించు ... గొప్పగా ఆలోచించు. అదే నీ జీవితానికి విలువను తెచ్చి పెడుతుంది.

187. శారీరక దృఢత్వం కంటే మానసిక స్థిరత్వం గొప్పది. దీన్ని సాధించడంపైనే విజయం ఆధారపడి ఉంటుంది.

188. జీవితం అనే ఆటలో గెలిచామా? ఓడామా? అని కాదు. ఆట ఆడేటప్పుడు ఆనందంగా ఆడామా? లేదా? అన్నదే ముఖ్యం.

189. అపజయం జరిగినదాన్నిబట్టి ఉండదు. దాన్ని మీరెలా తీసుకుంటారన్న దాన్ని బట్టి ఉంటుంది.

190. ప్రతి ఒక్కరినీ మీరు ఎదురు చూసే తీరులోకి మార్చాలని అనుకోకండి. అంతకన్నా ఎదుటి వాళ్లను అలాగే అంగీకరించడం నేర్చుకోండి.

191. ఎవరిపట్ల ప్రతీకారం తీర్చుకోవాలని మీరు అనుకుంటున్నారో, ఆ వ్యక్తే చాలా మౌనంగా మీమీద ప్రతీకారం తీర్చుకుంటున్నాడు.

192. దిగులు చెందకుండా, ఉత్సాహం కలిగి ఉండటం ఐశ్వర్యానికి మూలం.

193. కష్టాలు బలహీనుడ్ని కుంగదీస్తాయి. బలవంతుడ్ని మరింత అభివృద్ధి పథంవైపు నెట్టుతాయి.

194. ఒక లక్ష్యాన్ని పెట్టుకుని దాన్ని సాధించినప్పుడు పొందేదే అసలైన ఆనందం.

195. వాస్తవాల కంటే, ఊహల గురించే తలచుకొని మనుషులు ఎక్కువ కలత చెందుతుంటారు.

196. మెరుగుపట్టని వజ్రం ప్రకాశించదు, కష్టాలను ఎదుర్కోని మనిషి రాణించడు.

197. దేవుడు ఇంటింటికి రాలేక తల్లిని సృష్టించాడు.

198. జీవితంలో తప్పలు అందరూ చేస్తారు. అయితే తప్పకు బాధ్యతను అంగీకరించి సరిదిద్దుకునేవారే విజేతలుగా నిలుస్తారు.

199. నువ్వు ఎంచుకున్న దారిని విడువకుండా పయనిస్తున్నప్పడు ప్రగతి సాధిస్తావు.

200. నిజమైన సంపదంటే ధనం కాదు. మనసు ప్రశాంతంగా ఉండటం అని అర్థం.

201. సృజనకు మూలం ఆలోచన. నీవు కోరుకున్నది దీని ద్వారానే సాధించగలవు.

202. జ్ఞానం లేక పోవటం కన్నా శ్రద్ధలేక పోవటం ఎక్కువ హానికరం.

203. ఒత్తిడిలో కూడ ధైర్యంగా ఉండటం ఉన్నతమైన విషయం.

204. తాను సరిగా వున్నానని సమర్థించుకోవడం కంటే, తనను తాను సరిగా వుంచుకో గలిగేలా ఉండగలగటం సరియైన పని.

205. ధ్యానాన్ని-ఒక పనిగా చేయకు. ప్రతి పనినీ ఒక ధ్యానంగా చేయి.

206. నీ పని ఫలితాలపై కాకుండా, ముందు కర్తవ్యాన్ని నిర్వర్తించినప్పడు జీవితం సుఖంగా సాగిపోతుంది.

207. పనుల మధ్య విశ్రాంతి అంటే- మరో పనిని చేయడమే.

208. మౌనానికి మహత్తర శక్తి వుంది. మంచి ఆలోచనలు, నిర్ణయాలు మౌనం నుండే పుడతాయి.

209. ఏ పని చేసినా, ఎవరికోసం చేసినా, సేవా భావంతో చేయాలి.

210. అసమర్థులు వేటిని చూసి భయపడి మానేస్తారో వాటిని సమర్థులు అవకాశాలుగా మలచుకుంటారు.

211. ఒంటరిగా బతక గలిగినవాడు అందరికన్నా శక్తిమంతుడు.

212. సేవ అనేది ఒక వృత్తి కాదు, అది అంకిత భావంతో చేసే పుణ్యకార్యం.

213. ప్రపంచంలోని ఏ గొప్ప వస్తువు కూడా మంచి స్నేహితుడితో సరితూగటం కాదు.

214. మంచివాడనిపించుకోవాలని చెడును సమర్థించే కంటే దానిని ఎదుర్కోవడమే ఉత్తమం.

215. పుస్తకాలు చదవాలనే అభిరుచి వున్న మనిషి ఎక్కడున్నా సుఖ సంతోషాలతో వుండగలుగుతాడు.

216. వైఫల్యం నిరాశకు కారణం కాకూడదు. కొత్త ప్రేరణకు పునాది కావాలి.

217. పుస్తకాల కన్నా ప్రకృతి ఎక్కువ విషయాలను తెలియజేస్తుంది.

218. బాధ్యత తెలిసిన వ్యక్తికి పనే ప్రపంచం. బాధ్యతారహితులకు సోమరులే ఆదర్శం.

219. పూల పరిమళం గాలివాటుకే వెళుతుంది. కానీ, మనిషి మంచితనం ప్రతి దిక్కుకూ ప్రసరిస్తుంది.

220. అనుకున్నది సాధించటానికి రెండో ఆలోచన లేకుండా లక్ష్యంపైనే మనసును కేంద్రీకరించాలి.

221. నువ్వు కోరుకున్నవన్నీ దొరకనప్పుడు, నీకు అవసరంలేని వాటిని గురించి ఆలోచించకు.

222. ప్రతి అడుగును లక్ష్యంగా మార్చడం, ప్రతి లక్ష్యాన్నీ అడుగుగా మార్చడం ద్వారా విజయం సాధించవచ్చు.

223. పరాయి వాళ్ళ దివ్య భవనాల్లో నివసించడం కంటే, సొంత గుడిసెలో ఉండటం మేలు.

224. గతాన్ని విసర్జించండి. మిమ్మల్ని మీరు ప్రేమించండి. ప్రతీ క్షణాన్ని పూర్తిగా అనుభవించండి.

225. మనసులో ఎటువంటి కల్మషం లేకుండా మనిషి మనీషిగా జీవించడమే మహనీయత.

226. ఇచ్చింది మర్చిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకముంచు కోవడమే స్నేహం.

227. సత్పురుషుల జ్ఞాన సంపద కేవలం సజ్జనులకు మాత్రమే ఉపయోగపడుతుంది.

228. పరోపకార గుణం కలిగినవారు ఆశలను వదలివేస్తారు. ఓర్పును కలిగియుంటారు. గర్వమును విడుస్తారు.

229. పరిస్థితి అనుకూలించినా, అనుకూలించకపోయినా సంతోషంగా ఉండే వాడే నిత్య సంతోషి.

230. నాకు చెప్పలు కరవయ్యాయని ఏడ్చాను. కాళ్ళులేని వ్యక్తిని చూసేవరకూ.

231. ఆపదలో ఉన్నవారికి సేవ,సహాయం చేసిన వారే ఎక్కువ ఆనందంగా ఉంటారు.

232. బాల్యంలో ప్రేమించే తల్లిదండ్రులను కలిగి ఉండటం ఆ తర్వాత పుస్తకాలను చదువుతూ ఉండేవారే నిజమైన భాగ్యవంతులు.

233. అందరినీ ప్రేమించు, కొందరినే నమ్ము, ఎవరికీ హాని చేయకు.
234. వందమందికి నువ్వు సహాయం చేయలేకపోవచ్చు, కనీసం ఒక్కరికైనా సహాయపడు.
235. రాపిడి లేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలు తట్టుకోలేని మనిషి ఏనాటికీ పరిపూర్ణత సాధించలేడు.
236. గతాన్ని మరచిపో, ప్రస్తుతం నీ ముందున్న కర్తవ్యాన్ని గురించే ఆలోచించు.
237. కలసిరావటం ఆరంభం, కలసి ఉండాలని నిశ్చయించుకోవడం ప్రగతికి చిహ్నం, కలసి పనిచేయడం విజయానికి సోపానం.
238. పనిలోనే ఆనందించేవానికి ఫలితంపై ఆలోచన ఉండదు.
239. హడవడి వల్ల ఎలాంటి లాభం ఉండదు. ఇది ఉన్నవారు ఎప్పటికైనా నష్టపోతారు.
240. ప్రతీ వైఫల్యం మనల్ని విజయానికి మరింత చేరువ చేస్తుంది.
241. ఒకే పుస్తకాన్ని ఎందరో చదువుతారు. కాని కొందరే దానిలోని మంచివల్ల ప్రభావిత మవుతారు.
242. విజ్ఞానాన్ని ఆచరణలో పెట్టగలిగిన పరిజ్ఞానం కలిగినవాడే, నిజమైన నాయకుడు.
243. ధైర్యం ఉంటే దేనినైనా సాధించవచ్చు. అయితే ఆ ధైర్యానికి ఆత్మవిశ్వాసం తోడవ్వాలి.
244. ఇతరులకు ఎంత సహాయం చేసావో లెక్కించక పోవడమే నీలో వున్న గొప్ప లక్షణం.
245. ఈ ప్రపంచంలో మీరొక్కరే మీలా ఉన్నారు. ఆత్మవిశ్వాసానికి తొలిమెట్టు ఇదే.
246. ఇతరులు విమర్శిస్తున్నప్పడు నువ్వు ఆలోచించు.. ఇతరులు సంశయిస్తున్నప్పడు నువ్వు నిర్ణయం తీసుకో... ఇతరులు వాయిదా వేస్తున్నప్పడు నువ్వు బాగా పని చెయ్యి.
247. ప్రతి అవకాశంలోనూ కొన్ని అడ్డంకులుంటాయి. ప్రతి అడ్డంకి వెనుకా కొన్ని అవకాశాలుంటాయి. మనం దేన్ని చూస్తామన్నదే ముఖ్యం.
248. జీవితంలో మనం ఎంత సంపాదించాం, ఎంత పోగేశాం అన్నది కాదు. మన ద్వారా పదిమందికి ఎంత పంచాం అన్నది ముఖ్యం. అది మనం ఎటువంటి బతుకు బతికామో, బతుకుతున్నామో నిర్ధారించేదీ, నిగ్గు తేల్చేది!
249. తాము అనుసరించలేని మంచితనాన్ని చూసి ప్రతి వ్యక్తి భయపడతాడు.
250. మీరు మరొకరి జీవితాన్ని బాగుపరచాలని ప్రయత్నిస్తే చాలు - మీ జీవితమూ బాగుపడుతుంది.
251. మిత్రుడు ఆనందంగా ఉన్నప్పడు ఆహ్వానిస్తే వెళ్ళాలి. కష్టాలలో ఉన్నప్పడు పిలవకున్నా వెళ్ళాలి.
252. జీవితంలో మీకు సంభవించిన విషయాలను గురించి కాకుండా, మీరు చేయగలిగిన విషయాలను గురించే ఎక్కువగా ఆలోచించండి.
253. అన్వేషణ ఆపకండి. అన్వేషించిన కొద్దీ కొత్త విషయాలు తెలుస్తూనే ఉంటాయి.
254. ఇతరుల కష్టాలలో పాలు పంచుకునే వారికి నిజమైన మిత్రులు లభిస్తారు.
255. ప్రేమించడమంటే హృదయంతో ప్రశంసించడం. ప్రశంసించడమంటే మనసుతో ప్రేమించడం.
256. నిన్ను నీవు చేతకానివాడిగా అనుకుంటే, ఇతరుల ముందు అలాగే అయిపోతావు.
257. సోమరితనాన్ని, వృథా కాలక్షేపాన్ని విడిచి ఏకాగ్రతతో లక్ష్య సాధనకు ఉపక్రమించాలి.

258. సేవా దృక్పథంతో చేసే త్యాగంలోనే మనిషికి ఆనందం, స్వేచ్ఛ లభిస్తాయి.
259. జీవితం నదిలాంటిది. అందులో సుడిగుండాలే కాదు ... తెలియని మొసళ్ళు ఉంటాయి.
260. ఉన్నది పొదుపుగా వాడుకోవడం కూడా ఆదాయం పెంచుకునే మార్గం.
261. వ్యక్తిలో జ్ఞానం లేకున్నా నైతికత ఉంటే అదే అతని గొప్పతనాన్ని చాటుతుంది.
262. మంచి రోజులు ఏర్పాటై ఉండవు. మనం చేసే పనులను బట్టే అవి రూపుదిద్దుకుంటాయి.
263. ఏ పనీ అల్పంకాదు. ఇష్టమైన పని లభిస్తే పరమ మూర్ఖుడు సైతం చెయ్యగలడు. అన్ని పనులూ తన కిష్టంగా మలచుకునే వాడే తెలివైనవాడు.
264. ఎవరో వచ్చి నిన్ను నడిపిస్తారని ఎదురు చూడకు. నువ్వు చేయవలసింది ఒంటరిగానే చెయ్యి.
265. ప్రేమతో నిండిన హృదయం నిజమైన జ్ఞానాన్ని అందిస్తుంది.
266. నలుగురికి మేలు చేయాలి, నేను బాగుండాలి అనుకునే వ్యక్తి మనసు స్వచ్ఛమైన గులాబీని పోలి ఉంటుంది.
267. గొప్ప ప్రయత్నాలు, గొప్ప ఆలోచనలన్నీ హేళనతోటే మొదలవుతాయి.
268. శారీరక సౌందర్యం ఎంత ఉన్నా హృదయ సౌందర్యం లేకపోతే అదంతా దండగే.
269. చిన్న వయసులో సాధించే విజయం అద్భుతమైన ఆనందాన్నిస్తుంది.
270. ఏకాగ్రత సాధించాలంటే మన మనస్సులో మంచి ఆలోచనలు చేయాలి.
271. మన లక్ష్యాలు ఎలాంటివై ఉండాలంటే - ఇతరులకు సేవ చేయడం, ఈ దేశాన్ని మరింకింత ఆనందమయంగా చేయటానికి మన ప్రయత్నం మనం చేయడం.
272. ఆత్మవిశ్వాసం విజయానికి కీలకం. ఆత్మవిశ్వాసం నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని ఒకేసారి వెలికి తీస్తుంది.
273. మనల్ని మనమే ప్రేమించుకోలేకపోతే, మనల్ని ఎవరు ప్రేమిస్తారు.
274. భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతూ వర్తమానాన్ని మరచిపోవద్దు.
275. మనిషి జీవితంలోని ప్రతీ సంఘటనకూ ఒక ప్రయోజనం ఉండే ఉంటుంది. అలాగే ప్రతి అపజయంలోనూ నేర్చుకోవలసిన ఒక గుణపాఠం ఉండి ఉంటుంది.
276. నీవు అంకితభావంతో పనిచేస్తూ వృత్తి ప్రావీణ్యాన్ని సంపాదించు.
277. జరిగిపోయిన విషయాలు గురించి బాధపడకు. ఆ అనుభవాల నుండి నేర్చుకోవలసిన దానిని గమనించు.
278. మనం ఓ లక్ష్యం కోసం ప్రయత్నాలు చేయడం ప్రారంభించే దాకా మనలో అంతర్లీనంగా దాగివున్న శక్తి సామర్థ్యాల గురించి మనకే తెలియదు.
279. మనకు తెలిసిన విషయాలలో మంచి వాటిని వీలున్నంత ఎక్కువ మందికి పంచిపెట్టాలి. కోరుకుంటున్నవారికి పంచే ప్రయత్నం చేయండి.
280. జ్ఞానం కలిగిన ధనికులు, దాన-ధర్మాలు చేస్తూ, నిజమైన ఆనందాన్ని అనుభవిస్తూ ఉంటారు.
281. మన జీవితంలోని ప్రతీ క్షణాన్ని మరపురాని క్షణంగా చేసుకోవడానికి ప్రయత్నిద్దాం.
282. ఉన్న దానికంటే తక్కువగానే కనిపించు. అలాగే తెలిసిన దానికంటే తక్కువగానే మాట్లాడు.
283. మనం సుఖంగా జీవించడానికి, ఆనందంతో జీవించడానికి మధ్య చాలా తేడా ఉందని గ్రహించాలి.

284. మనసు మారిపోకముందే తలచిన మంచి పనులను చేసెయ్యండి.

285. మనిషి విజయం సాధించడానికి క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం ఉండాలి.

286. తాను సంపాదించిన ధనమే ఉత్తమం. తండ్రి నుంచి సంక్రమించిన ధనం మధ్యమం. ఇతరుల ధనానికి ఆశపడటం అధమం.

287. మనపై మనకు శ్రద్ధ, భక్తి, విశ్వాసాలు లేకపోతే, మనం ఇతరులకేమి మంచి చెప్పగలం - ఏమి మంచి చేయగలం.

288. వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలలో పంచుకునే జ్ఞానాన్ని, వ్యూహాలను లోతుగా అర్థం చేసుకుని, కనీసం 21 రోజులపాటు పూర్తి విశ్వాసంతో దాన్ని ఆచరిస్తే మీ జీవితాలలో విజయం తేలికగా సాధించవచ్చు.

289. ధనం సంపాదించడంతో నీకృషిని ఆపవద్దు. దయాగుణం, ధర్మబుద్ధికూడా అలవర్చుకో.

290. మన జీవితాల్నేకాదు, మన చుట్టూ ఉన్నవారి జీవితాలలో కూడా కొంత వెలుగును నింపుదాం.

291. మనం మంచివారిగా ఉండగలగడం అంటే - చెడ్డవాళ్ళకి దూరంగా ఉండటానికి ప్రయత్నించడమే.

292. మీ హృదయాన్ని పూర్తిగా తెరచి ఉంచినప్పుడే, ఇతరుల హృదయాలను తాకగలుగుతారు.

293. తెలివైన వారు ప్రారంభంలోనే చేసే మొదటి పనిని, తెలివి తక్కువవారు చివరలో కూడా చేయడానికి సందేహిస్తూ ఉంటారు.

294. మనం ఏదైనా మంచి పనిని చేయగలం అనే మంచి ఆలోచన మనకు వస్తే చాలు - అదే మనకు చేయగల శక్తినిస్తుంది.

295. మంచి స్నేహితుల్ని పొందాలంటే, ముందుగా మనం మంచి స్నేహ భావాలు కలిగి ఉండాలి.

296. నీలోపల ఉన్న శక్తిని వినియోగించుకోవడం ప్రారంభిస్తే చాలు - నీ జీవితం ఇప్పటికన్నా తప్పకుండా మెరుగ్గా తయారవుతుంది.

297. ఆపదలో అవసరాన్ని, బాధల్లో మనసును తెలుసుకుని సహాయపడేవాడే నిజమైన స్నేహితుడు.

298. నీ జీవితంలో జరిగిన విషయాలకు ఆందోళన పడవద్దు. అందులో నుండి ఆనందంగా జీవించడం నేర్చుకో.

299 ఎవరినైనా పదిమందిలో ప్రశంసించు. అవసరమైతే ఏకాంతంలో మందలించు.

300. చెడుఆలోచనలు రాకుండా జాగ్రత్త పడండి. మంచిబుద్ధితో శ్రద్ధపెట్టి మంచి ఆలోచనలవైపు దృష్టి సారించండి.

301. నిజాయితీ పరులను చూసి చాలామంది సహించలేరు. ఎందుకంటే, ఎక్కువ శాతం అలా ఉండలేనివారే.

302. వ్యక్తిత్వం అన్నది మేధ కంటే గొప్పది. ఉన్నతమైన వ్యక్తిత్వం జీవించడం, అర్థవంతంగా ఆలోచించడం కూడా చేయగలదు.

303. మంచి బుద్ధులచేత, మంచి నడకల చేత, మంచిమాటల చేత మాత్రమే మంచిని పొందగలం, మంచిని పెంచగలం.

304. వివేకవంతులకు మంచి పుస్తకమే అసలైన మిత్రుడు.

305. కష్ట-సుఖాలు, మంచి - చెడులు, ముళ్ళ-పువ్వులు, దుర్మార్గుల-సన్మార్గుల రంగుల పూలబుట్ట ఈ సమాజం.

306. మన లక్ష్యాలపై మనకు విశ్వాసం ఉండి, గెలిచి తీరాలన్న దృఢ సంకల్పం ఉన్నంతకాలం, విజయం మనకు లభించితీరుతుంది.

307. ఓర్పుకు మించిన కవచం లేదు. మంచి మిత్రునికి మించిన ఔషధం లేదు.

308. డబ్బుతో స్నేహితులను సంపాదించవచ్చేమో. కానీ, డబ్బు లేకుండా స్నేహితులను సంపాదించడమే గొప్ప.

309. సిద్ధికంటే సాధన ముఖ్యం. ఏమి సాధించావు అనే దానితోపాటు ఎలా సాధించావు అనేదే ముఖ్యం.

310. సృజనాత్మకంగా ఆలోచించేవారు మరొకరెవరికి నకలుగా ఉండాలని అనుకోరు. వారి మార్గం వారికి ప్రత్యేకమై ఉంటుంది.

311. సత్యాన్ని నిర్భయంగా చెప్పదలచినవారు దేని గురించీ సంకోచించనవసం లేదు.

312. చెడు స్నేహితునితో సమయం గడపటం కంటే ఒంటరిగా ఉండటం మేలు. ఒంటరిగా ఉండటం కంటే మంచి మిత్రునితో ఉండటం మరింకింత మేలు.

313. మనం తలపెట్టిన కార్యం అందరికీ మంచి చేసేది అయితే భగవంతుడు మనకు తోడుగా ఉంటాడు.

314. పాత “మీరు” గా ఉండటంకంటే, కొత్త “మీరు” గా మారుతూ ఉండటం అభివృద్ధిని చూచిస్తుంది. నిరంతరం మార్పుని ఆహ్వానిస్తూ ఉండాలి.

315. జీవితంలో కష్టాలనేవి ఉండకూడదని చాలామంది అనుకుంటారు. నిజానికి అలా అనుకోవడంవల్లే కష్టాలు కష్టంగా తోస్తాయి.

316. సంకల్పబలం ఉన్నవారు దేనికీ ఆందోళన చెందరు. జీవితంలో అభివృద్ధి చెందడానికి, శక్తిమంతులుగా అవ్వడానికి, విజయం సాధించడానికి ఇవే దోహదాలు.

317. అమ్మకానికి వచ్చింది కదా అని అవసరం లేని వస్తువును కొనకూడదు. అవసరమున్న వస్తువును కొనడానికి వెనుకాడకూడదు.

318. మీ జీవితంలో మీకు ఎన్ని ఎత్తు పల్లాలు, సమస్యలు, సంక్షోభాలు ఎదురైనప్పటికీ, మీ ఆలోచనే మీకు మూలశక్తి కావాలి.

319. పదిమంది స్నేహితులవల్ల కలిగే లాభం కన్నా, ఒకమంచి పుస్తకం ద్వారా కలిగే లాభం ఎక్కువ కావచ్చు.

320. జీవితాన్ని తీర్చిదిద్దగలిగే పుస్తకాలను ప్రతి ఇంటి గ్రంథాలయంలో పెట్టుకోవాలి.

321. కాలాన్ని సరిగా నిర్వహించుకున్న వ్యక్తి, మనసును సవ్యంగా నిర్దేశించుకుంటాడు.

322. శ్రమ ద్వారానే ఆరోగ్యదాయకమైన ఆలోచనలు వస్తాయి.

323. మీకు ప్రకృతి ప్రసాదించిన వాటికి కృతజ్ఞతలు చెప్పకుంటూ ఉండండి. మీకు సహాయం చేసిన వారికి సహాయపడండి.

324. మీరు గులాబీలను అందించటంపై ధ్యాస నిలపండి. మీ చేతికి కూడా కొంత పరిమళం అంటుకునే ఉంటుంది.

325. మీ సమయాన్ని మరొకరు వ్యర్థం చేయకుండా జాగ్రత్తపడండి. ముఖ్యంగా

చెడు స్నేహితులతో అప్రమత్తంగా ఉండండి.

326. సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాలలోని అందాన్ని, చంద్రోదయంలోని సౌందర్యాన్ని, చూసినప్పుడల్లా, సృష్టికర్తపట్ల ఆరాధనతో మన ఆత్మలు ఉప్పొంగి పోవాలి.

327. ఇతరుల కొరకు తనేమైనా చెయ్యగలనా, తనద్వారా పదిమందికి మేలు జరగాలని కోరుకునే వాడే ఉత్తముడు.

328. మనం నమ్మి పోరాడే క్రమంలో ఓటమిని చూసి సత్యాన్ని వదులుకోకూడదు.

329. ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.

330. పదిమందికీ మన గురించి మనమే చెప్పకోవలసిన స్థితిలో వుంటే - మనం సాధించాల్సింది ఇంకా ఉన్నదని అర్థం.

331. మనల్ని మనం సంసిద్ధం చేసుకోవడం కన్నా కష్టమైనదేదీ ఉండదని గ్రహించాలి.

332. పనిచేసే ప్రతిసారీ సత్ఫలితాలు రావు. కాని పని చేయకపోతే ఏ ఫలితం ఉండదు.

333. సొంత లాభం కంటె సమాజం గురించి కూడా ఆలోచించు.

334. వ్యక్తి అహాన్ని తగ్గించుకోవడమంటే వ్యర్థమైన అంశాలను ప్రక్కన పెట్టటమే. ఇదే మనిషి ఉన్నతికి సోపానంగా నిలుస్తుంది.

335. మనిషి జీవితంలో వచ్చే ప్రతిరోజూ క్రితం రోజుకన్నా, ఎంతో కొంత జ్ఞానాన్ని నేర్పుతుంది.

336. అన్నిటికీ సిద్ధపడినవారు ప్రతికూల సమయంలో సైతం మంచినే పొందగలుగుతారు.

337. అవమానాన్ని భరించి సర్దుకొనిపోయేవారిలో ఎంతో గొప్పతనం దాగి వుంది.

338. విభిన్నంగా ఆలోచించు... వినూత్నంగా యత్నించు... అది వ్యాపారంలోనైనా, జీవితంలోనైనా....

339. బంగారపు ప్రతి పోగు ఎంత విలువైనదో, కాలపు ప్రతి క్షణమూ అంతే విలువైనది.

340. దురాశ, అసూయ, గర్వం-ఈ మూడు ఎంతటి మనిషినైనా దహించివేస్తాయి.

341. ఒక దారిలో అవకాశం కన్పించకపోతే, మరొక దారిలో తప్పకుండా దొరికే అవకాశం ఉంటుంది.

342. ఆలోచనలు కూడా మొక్కలలాంటివే... వాటిని నీరుపోసి పెంచాలి. లేకపోతే అవికూడా వాడిపోతాయి !

343. ఎవరైనా తాము చేస్తున్న పనిని ప్రేమించాలి. అపుడు ఎటువంటి కష్టమైన పనైనా సరే సృజనాత్మక స్థాయికి చేరుతుంది.

344. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి. లేకుంటే మనసును చైతన్యంగా, స్థిరంగా ఉంచుకోలేం.

345. మంచివారు నిరంతరం తమశక్తిని పెంచుకునే ప్రయత్నం చేస్తూ ఉంటారు.

346. అథః పాతాళానికి తొక్కేలా ఉండే మీ ఆలోచనలకు భయపడకండి. ఆ శక్తినంతటినీ ఆకాశానికి ఎదిగేందుకు వాడుకోండి.

347. ఇతరులను ప్రేమించగలిగినవాడే స్వేచ్ఛను ప్రేమిస్తాడు. తనను తాను ప్రేమించుకునే వాడే అధికారాన్ని ప్రేమిస్తాడు.

348. ఎదుటివారిలో మంచిని చూసిన రోజున నీలోమంచి పెరుగుతుంది. ఆ

మంచిని పదిమందికి పంచినరోజున నీ జన్మ ధన్యమవుతుంది.

349. విమర్శలన్నింటిలో ఆత్మవిమర్శ అత్యుత్తమైనది.

350. జీవితం మధురమైనదే. అయితే, అది నీకు లభించే జీవిత భాగస్వామిపై ఆధారపడి ఉంటుంది.

351. గడ్డిమేసి ఆవు పాలిస్తుంది. పాలుతాగి మనిషి విషమౌతాడు. అది గడ్డి గొప్పతనమా....ఇది పాలదోషగుణమా....!!

352. ఘనకార్యాలు సాధించడానికే భగవంతుడు మనను ఎన్నుకొన్నాడని విశ్వసించు. ఆ విశ్వాసమే ఘనకార్యాలను సాధించగల శక్తినిస్తుంది.

353. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడుతున్నారో, అక్కడ దేవతలు ఆనందిస్తారు. తమ వరాలను కురిపిస్తారు.

354. లోభం అనే హీనగుణం ఉన్నవాడు తృప్తిగా అనుభవించలేడు.

355. పిల్లలనుంచీ, గొప్ప వ్యక్తులనుంచీ అంటే అందరినుంచీ మనం నేర్చుకోవలసింది చాలా ఉందని గ్రహించాలి.

356. దేశ పురోభివృద్ధి కోసం పాటుబడిన వ్యక్తులు అంతరించినా వారి ఆలోచనలు మాత్రం సజీవంగా స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.

357. ఉపాధ్యాయుడు ఇస్తాడు. విద్యార్థి స్వీకరిస్తాడు. ఇవ్వడానికంటూ అతనివద్ద కొంత ఉండాలి. స్వీకరించడానికి ఇతడు సిద్ధంగా ఉండాలి.

358. గొప్ప పనులెప్పుడు సులభతరం కాదు. అందుకు సమయపాలన, సహనం, దృఢమైన సంకల్పం కావాలి.

359. కష్టాన్ని దూషించకు, ఆహ్వానించు. కష్టంలోంచి కొత్త మనుగడ, గొప్ప ఎదుగుదల పుట్టుకొస్తుంది.

360. వివేకవంతునికి సుఖం పాదాల దగ్గరే కనిపిస్తే, మూర్ఖునికి సుఖం దూరంగా కనిపిస్తుంది.

361. గడచిన ప్రతిరోజూ మనము ఏదైనా నేర్చుకొనేదిగా ఉండాలి.

362. సకాలంలో ప్రారంభించిన పనులు ఉత్తమ ఫలితాలను ఇస్తాయి.

363. నీ సరిసమానులతో మాత్రమే స్నేహం చెయ్యి.

364. ధర్మాచరణం తెలిసిన వ్యక్తికి అతిథి సామాన్యుడైనా పూజనీయుడే.

365. మనస్సును అదుపులో ఉంచుకోగల వ్యక్తియే మంచి ప్రవర్తన కలిగి ఉంటాడు.

366. నీకన్నా గొప్పవారిని చూసి అనుసరించు, తక్కువ వారిని చూసి సాయం చెయ్యి.

367. చెయ్యగలిగే శక్తి ఉన్నవాడికంటే, చెయ్యాలనే కోరిక ఉన్నవాడు ఎక్కువ చేస్తాడు.

368. జీవితంలో ముందడుగు వేయడానికి సహకరించేవి - అవసరం, ఆసక్తి.

369. స్వార్థమును విడిచి ఇతరులకు మేలు చేసే వారిని ఉత్తమ పరోపకారులన్నారు. తమ యొక్క మేలు చూసుకుంటూ... ఇతరులకు కూడా మేలు చేయడానికి ప్రయత్నించేవారు మధ్యములు. తమ మేలు కొరకు ఇతరులకు కీడు తలపెట్టే వారు అధములు.

"అక్షర రూపము దాల్చిన ఒకేఒక్క సిరాచుక్క - లక్ష మెదళ్లకు కదలిక" - కాళోజి

## నా మాట

**" My whole ambition in life is to set in motion a machinery which will bring noble ideas to the door of everybody... " - *Swami Vivekananda***

ఈ ఉదాత్త ఆశయమే స్ఫూర్తి.

మాటలు - కేవలం అక్షరాల మూటలేకదా! అనుకుంటూ పట్టించుకోకుండా ఉండే తత్వాన్ని పక్కన పెట్టగలిగినప్పుడే పురోగమనం సాధ్యమవుతుంది. ఆలోచనల సామర్థ్యాన్ని, మాటల ప్రభావాన్ని, చక్కని ప్రేరణల స్ఫూర్తిని, నిరంతరం అందిపుచ్చుకున్నప్పుడే జీవిత పరమార్థం తెలిసివస్తుంది. మనిషి మనీషి కాగలుగుతాడు. ఇతరులకు మార్గదర్శకుడు అవుతాడు.

ఆలోచనల ఆంతర్యాన్ని గ్రహించి, ఆచరించడానికి పూనుకోవాలి. నాటని విత్తనాలు మొలకెత్తనట్లు గానే, ఆచరించని ఆలోచనలు ప్రభావాన్ని చూపవు.

చాలాసార్లు కొద్దిపాటి స్వార్థమే కృషికి కావలసిన ప్రేరణను అందిస్తుంది. ఆ స్వార్థం పరిధులు దాటితే ఆ వ్యక్తికి మేలు కలుగదు. సమాజానికి కీడు జరుగుతుంది. అందుకని, స్వార్థాన్ని తగ్గుముఖం పట్టించాలి. మానవతా విలువలతో కూడిన సేవాభావం వైపు దృష్టి నిలపాలి.

ఈ మంచి మాణిక్యాలు నా సేకరణ. ఎందరెందరో చెప్పిన మాటలు ఉన్నాయి. బాగా ప్రచారంలో ఉన్నవి ఉన్నాయి. నాకు నచ్చినవి నేను ఎన్నుకున్నాను. ఈ ఆలోచనను తొలుత ప్రవచించిన మహితాత్ములకు, ప్రచురించి ప్రచారం కలిగించిన అనేక పత్రికాధిపతులకు, వేల వందనాలు.

**"సర్వేజనాః సుఖినోభవన్తు"**

***

"369 మంచి ముత్యాలు" (5వ ప్రచురణ)లో పేర్కొన్నట్లు -

1. **శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ గారికి,** (www.yandamoori.com)

2. **శ్రీ రఘు గురూజీ గారికి,** (ధ్యానమండలి స్థాపకులైన పూజ్యశ్రీ భిక్షమయ్య గురూజీ గారి ప్రప్రథమ శిష్యులు)

3. **ఆచార్య వంగపల్లి విశ్వనాథం గారికి,** (www.**archive.org** లో search : Prof. V. Viswanadham; www.**scribd.com** లో search : Viswam.vangapally 4581)

1... 2... 3... అంటూ నన్ను మూడు అడుగులు ముందుకు వేయించిన పై ముగ్గురు గురువులకూ మరోసారి మనసారా నమస్కరిస్తూ ఈ మలి ప్రయత్నాన్ని మీ అందరి ముందుంచుతున్నాను.

శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ గారి "విజయానికి అయిదు మెట్లు" పుస్తకాన్ని నాకు ఇచ్చి, చదవమని, స్ఫూర్తినిచ్చిన శ్రీ కాలేరు నరసింహం గారికి,

నేను మానసికంగా దృఢంగా తయారవ్వడానికి చాలా మంచి విషయాలు చెప్పి, ఆచరించేటట్లు చేసినందుకు శ్రీ కె.ఆర్.కె. సురేష్ బాబు గారికి,

ఈ "369 మంచి మాణిక్యాలు" (స్ఫూర్తినిచ్చే మంచి ఆలోచనలు) సవినయంగా అంకితం.

***

రంగురంగుల చక్కటి 200 పేజీల స్పైరల్ బౌండ్ పుస్తకం నాకు బహూకరించిన శ్రీమతి డా॥ జి.యల్.కె. దుర్గ గారు - "సద్వినియోగం చేయండి" అన్నారు. మంచి మాటల సేకరణకు మించిన సద్వినియోగం ఉంటుందా? ఈ సేకరణకు స్ఫూర్తినిచ్చిన శ్రీమతి జి.యల్.కె. దుర్గ గారికి మనసారా కృతజ్ఞతలు.

పెరిగే ధరలు ముళ్ళల్లా గుచ్చుకునే ఈ రోజుల్లో మీ పూలబాటలో ముళ్ళను ఏరివేస్తానని, వీలున్నంత తక్కువ లాభంతో, అందంగా అచ్చువేసి ఇస్తున్న వాగ్దేవి ప్రింటర్స్ శ్రీ పి. వాసుదేవరావు గారికి, శ్రీ పి. శ్రీధర్‌రావు గారికి నా మనస్సుమాంజలులు.

మంచిని పెంచాలనే ఈ ప్రయత్నానికి మీరు సహృదయంతో స్పందిస్తారని ఆశిస్తూ,

విజయదశమి,
28 సెప్టెంబర్, 2009

విన్నవిస్తూ...
**వేగేశ్న గోవిందరాజు**

## విజయవంతమైన మనిషి ఇలా ఉంటాడు :

జీవితంలో విజయం సాధించాలని అందరూ కోరుకుంటారు. అలా విజయం సాధించడానికి "ఒక విజయవంతమైన మనిషి" ఎలా ఉంటాడో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఈ 18 సూత్రాలలో మీలో ఎన్ని ఉన్నాయో, ఎంతగా ఉన్నాయో, బేరీజు వేసుకోండి. తక్కువగా ఉన్నవాటిని బలోపేతం చేసుకోండి. ఇంతవరకూ లేని వాటిని సమకూర్చుకోండి.

1. ఏ పనినైనా కష్టపడి కాదు, ఇష్టపడి చేస్తాడు. 2. తన బలాలు, బలహీనతలను సరిగా అంచనా వేసుకుని లక్ష్యాన్ని నిర్ణయించుకుంటాడు. 3. ఆత్మన్యూనతను తొలగించుకుని, ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకుంటాడు. 4. ప్రతి విషయంలోనూ ఆశావాద దృక్పథంతోనే ఉంటాడు. 5. తోటి వారందరితోనూ సఖ్యతగా ఉంటాడు. 6. ఆర్థికంగా ఎదగాలంటే, సమయాన్ని సరిగా వినియోగించుకుంటాడు. పొదుపును పాటిస్తాడు. 7. ఏ పని మొదలు పెట్టినా మధ్యలో ఆగడు. అనుకున్న గమ్యం చేరేవరకూ ఎన్నో అడ్డంకులు, నిరుత్సాహ పరచేవారూ వచ్చినా, ధైర్యంగా ముందుకు దూసుకుపోతాడు. 8. సమస్యలొస్తే నిరుత్సాహపడక, పరిష్కారాలవైపు ఆలోచనలు చేస్తాడు. 9. అపజయానికి కారణాలను కనుగొంటాడు. గుణపాఠాలు నేర్చుకుంటాడు. 10. గత అనుభవాలలోని మేలైన విషయాలన్నింటినీ గ్రహించడానికి ప్రయత్నిస్తాడు. అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకుంటాడు. తరచూ సమీక్షించుకుంటూ ఉంటాడు. 11. సాధించ తలపెట్టిన ఆశయాన్ని అంచెలంచెలుగా విభజించి ప్రతిదశను, ఏ కాలవ్యవధిలో సాధించాలో నిర్ణయించుకుంటాడు. 12. సత్యాన్ని, సన్మార్గాన్ని, విలువలను ప్రాణాలకంటే అధికంగా ప్రేమిస్తాడు. 13. నష్టం కలిగే భయంతోనో, లాభం పొందాలనే ప్రలోభంతోనో చెడును ఆశ్రయించడు. 14. తనకు అప్పజెప్పిన పనిలో ఏమాత్రం అలసత్వాన్ని చూపడు. ద్రోహం తలపెట్టడు. 15. ఇచ్చిన మాటను ఎన్నిపాట్లు పడైనా నిలబెట్టుకుంటాడు. 16. అన్ని వ్యవహారాల్లో నిలకడగా, నిజాయితీగా ప్రవర్తిస్తాడు. 17. మంచి ఆలోచనలను, మంచి మాటలను, మంచి పుస్తకాలను, మంచి స్నేహితులను, మంచి అలవాట్లను.... మంచిని వదలకుండా వుంటాడు. 18. విజయం సాధించిన తరువాత గర్వాన్ని, అహంకారాన్ని దరిచేరనీయకుండానే మరో ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుంటాడు.

---

ప్రచురణల ప్రతులకు, ఇతర వివరాలకు : **శ్రీమతి వి. శ్రీదేవి**,
ఫ్లాట్ నెం. 405/బి, రాధాకృష్ణ ఎస్టేట్స్, బాంక్ ఆఫ్ మహారాష్ట్ర బిల్డింగ్స్, కె.పి.హెచ్.బి. కాలనీ,
హైదరాబాదు – 500 072. ఫోను : 040–2305 5349 సెల్ : 99891 85023, 99638 96823
మనియార్డర్లు, డి.డి.లు "వి. శ్రీదేవి" పేరిట పంపండి. పోస్టేజి ఉచితము.

**: మీరు చదువదగ్గ మా ప్రచురణలు :**

**పూలబాటవారి మొదటి ప్రచురణ : "మీ మార్గం – మీ గమ్యం"** మీ జీవితాన్ని తీర్చిదిద్దుకునేందుకు స్ఫూర్తినిచ్చే సలహాలు, ఆత్మీయ సూచనలు. HUMAN VALUE ORIENTED PERSONALITY DEVELOPMENT - Presented by Prof. Vangapally Viswanadham and Vegesna Govinda Raju (**20 Pages Rs.3/-**)

**పూలబాటవారి రెండవ ప్రచురణ : "PERSONALITY DEVELOPMENT"** [with Human Value Orientation ] THOUGHTS & HINTS for Action Planning - Presented by : Prof. Vangapally Viswanadham (**20 Pages - Rs.4/-**)

**పూలబాటవారి మూడవ ప్రచురణ : " YOU AND YOUR LIFE... Your Way ... Your Destination "** Human Value oriented Personality Development - English adaptation of popular Telugu Book **" Mee Margam - Mee Gamyam "** - A collection of suggestions and Heart to Heart hints to motivate you to take charge and to mould your life - Presented by Prof. Vangapally Viswanadham and Vegesna Govinda Raju (**28 Pages Rs.5/-**)

**పూలబాటవారి నాల్గవ ప్రచురణ : "వ్యక్తిత్వ వికాసం"** – కార్యాచరణను ప్రోత్సహించే ఆలోచనలు, సూచనలు – మా రెండవ ప్రచురణ **" PERSONALITY DEVELOPMENT "** కు తెలుగు అనుసరణ. ఆచార్య వంగపల్లి విశ్వనాథం, డా॥ జి.ఎల్.కె. దుర్గల సమర్పణ (**36 పేజీలు రూ.6/–**).

**పూలబాటవారి ఐదవ ప్రచురణ : "369 మంచి ముత్యాలు"** – స్ఫూర్తినిచ్చే మంచి ఆలోచనలు. సమర్పణ :వేగేశ్న గోవిందరాజు (**20 పేజీలు రూ.4/–**).

**పూలబాటవారి ఆరవ ప్రచురణ :** "మీ జీవితంలో ఉందిలే మంచి కాలం ముందు ముందునా" – స్ఫూర్తితో జీవించాలి. తరగని ఉత్తేజాన్ని నిరంతరం పొందాలి.సంకలనం: వేగేశ్న గోవిందరాజు (**20 పేజీలు రూ.5/–**).

## "పూలబాట"లో మరో ముందడుగు...

**శుభారంభం :** శ్రీమతి అత్తలూరి విజయలక్ష్మిగారు సత్సంకల్పంతో, ఆర్థిక సహాయంతో ఈ **"పూలబాట సర్క్యులేషన్ లైబ్రరీ"** ని 15-8-2007 న ప్రారంభించడానికి ప్రేరణ నిచ్చారు. సహృదయంతో విరాళాలు ఇచ్చినవారికి, (69 మంది స్నేహితులు) జీవిత చందా దారులందరికీ (93 మంది సభ్యులు) హృదయ పూర్వక కృతజ్ఞతాంజలి. - 28-09-2009 (విజయ దశమి).

(1 నుండి 100 మంది సభ్యుల పేర్లు మా 'పూలబాట' 5వ ప్రచురణ "369 మంచి ముత్యాలు" పుస్తకంలో చివరి పేజీలో పేర్కొనడం జరిగింది.)

సర్వశ్రీ/శ్రీమతి 101. టి. జానకిరామయ్య, 102. యస్. రమ, 103. యం. నరేంద్ర, 104. యస్.వి. మాధవి, 105. కె. కాశీనాథ్, 106. ఏ.వి.యస్. మూర్తి, 107. యం. ఎల్లాజి, 108. యండమూరి అనుగీత, 109. జి. రామమోహన్‌దాస్, 110. కె.బి.వి. సీతారామరాజు, 111. వి.యస్.యన్. మూర్తి, 112. జి.డి. నరహరిబాబు, 113. వి. లింగరాజు, 114. కె.వి.యస్.ఆర్.ఆర్. శివకుమార్, 115. జి. వెంకటేశ్వరరావు, 116. వై. చంద్రరావు, 117. ఆర్. రమావతి, 118. జి.యస్. శివకుమార్ రెడ్డి, **119. ముదుండి శ్రీనివాసరాజు,** 120. యమ్. భాస్కరరాజు, **121. ముదుండి రమేష్ రాజు**, 122. బి. వెంకటేశ్వరరావు, 123. వి. గీతారాణి, 124. యమ్. ప్రేమ్‌కుమార్, 125. కె.వి. ఫణికిషోర్, 126. పి. గోపాలకృష్ణమూర్తి, 127. బి. శోభన్‌బాబు, 128. బి. సుజాత, 129. హెచ్.వి. వీరంరాజు, 130. ఆర్.కె.యస్. శ్రీహరిరాజు, 131. ఎ. రవీంద్ర, 132. వి. రమేష్, 133. వి. సువర్చల, 134. సి. వెంకటరత్నం, 135. బి.హెచ్.వి. కృష్ణంరాజు, 136. బి.హెచ్. లీలావతి, 137. గంపా నాగేశ్వరరావు, 138. సిహెచ్.ఎ.వి.ఎల్. రామకృష్ణంరాజు, 139. సిహెచ్. సుభద్రాదేవి, **140. నంబూరి సోమరాజు**, 141. యమ్. రామ్‌కుమార్, 142. యమ్. సుబ్బరాజు, 143. వి. రామచంద్రరావు, 144. యన్. రామస్వామి, 145. టి. క్రాంతి కిరణ్, 146. బి. కిరణ్‌బాబు, 147. యన్.యస్. రంగరాజన్, 148. యమ్.వి. సుబ్బరాజు, 149. వి. సుధ, 150. యస్. వెంకటేశ్వరరావు, 151. యస్. సుభద్ర, 152. యమ్. వెంకట్రామరాజు, 153. యమ్. అలివేలుమంగమ్మ, 154. కె. నరసింగరావు, **155. అల్లూరి వెంకట నరసింహరాజు,** 156. యస్. ప్రభావతి, 157. చల్లా విజయకుమార్ రెడ్డి, 158. చల్లా హేమలత, 159. పి. శ్రీధర్‌రావు, 160. పి. వాసుదేవరావు, 161. బి. వినోద్, 162. ఆకెళ్ల రాఘవేంద్ర.


**SUCCESS ATTAINMENT INSPIRATION**

(Personality Development Course)

You can avail the opportunity of attending the **FREE** Lectures, on Personality Development by Professional Speakers on the & FOURTH SUNDAY of every month, between 2-00 and 5-00 p.m.

**SRI SHIRIDI SAI BABA SANSTHAN**

at Meditation Hall, First Floor, Temple Premises, Shivam Road, Lane Beside A.T.I., Bagh Amberpet, Hyderabad Ph Nos. 040-27424824/040-65696983

**ALL ARE INVITED**


**యువభారతి**

**నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ** సంయుక్త ఆధ్వర్యంలో

**ప్రతినెలా, మొదటి ఆదివారం,**

**మధ్యాహ్నం 2-00 గంటల నుండి 5-00 గంటల వరకు,** చిక్కడపల్లి, అశోక్‌నగర్‌లో వున్న నగరకేంద్ర గ్రంథాలయంలో, యువభారతి సమావేశకర్త ఆచార్య వంగపల్లి విశ్వనాథం తెలుగులో నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాస ఉపన్యాసాలకు **అందరూ ఆహ్వానితులే, ప్రవేశం : ఉచితం.**

**ఆచార్య వంగపల్లి విశ్వనాథం గారి ఉపన్యాసాలు మరియు స్లైడ్స్** : వేర్వేరు సందర్భాలలో, వివిధ సంస్థలలో, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అనేక అంశాలపై, తెలుగు / ఇంగ్లీష్‌లలో చేసిన ప్రసంగాలను ఉచితంగా, ఇంటర్ నెట్‌లో వినడానికి, "Power Point Presentation" లను చూడటానికి

Please visit : http ://www.**archive.org** లో search : Prof. V. Viswanadham;
www.**scribd.com** లో search : Viswam.vangapally 4581

మీ అభిప్రాయాలను తెలుపండి. మీ మిత్రులకు ఈ ఉచిత సదుపాయం గురించి తెలియపరచండి.


**వెల: రూ. 4/-**

VAKDEVI, ✆ +91-40-27673772

7వ ప్రచురణ



# 369
# మంచి మాణిక్యాలు

స్ఫూర్తినిచ్చే మంచి ఆలోచనలు

ఆలోచించండి - కార్య శూరులవలె
ఉద్యమించండి - ఆలోచనా పరులవలె
విజయాన్ని సాధించండి - విజయుని వలె

**సమర్పణ : వేగేశ్న గోవిందరాజు**

స్ఫూర్తి:

**లక్షల ప్రతులు అందించాలనే**
**సత్సంకల్ప లక్ష్యంతో**
**సహృదయుల సహకారాన్ని ఆశిస్తున్నాం.**
**మీరూ ఆశీర్వదించండి.**

గోరంత దీపం
కొండంత వెలుగు



మంచి పుస్తకం నీడన
మీ మనసెంతో చల్లన

**పూలబాట ప్రచురణలు**
హైదరాబాద్ - 500 072

**రూ.4/-** **20** పేజీలు

**2010**